అందరికీ విజయాలు చేకూరాలి

ఎస్పీ అఖిల్ మహాజన్

పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పూజలు చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 13 : విజయదశమి నుంచి పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు చేసే ప్రతి పనిలో విజయం చేకూరాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకాంక్షించారు. ఈ మేరకు శనివారం విజయదశమి పురస్కరించుకొని తంగళ్లపల్లి మండలం తాడూరులోపి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధ, వాహన పూజలు చేశారు. జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి, జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, వారి కుటుబసభ్యులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రత పరిరక్షణలో నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుశాఖ ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. దుర్గమాత కరుణాకటాక్షలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయ దశమి పండుగను జరుపుకోవడం ఆనాటి నుంచి వస్తున్న సంప్రదాయమని, చెడును పారదోలేందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆర్ఐలు మదుకర్, యాదగిరి, రమేశ్, సీఐలు కృష్ణ, శ్రీనివాస్,ఆర్ఐలు సాయికిరణ్, రమేశ్, సిబ్బంది ఉన్నారు.

సుమన్‌ను కాపాడుతున్న పోలీసులు

యువకుడిని కాపాడిన పోలీసులు

ముస్తాబాద్, అక్టోబర్ 13: ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన సుమన్(20) యువకుడు పెద్ద చెరువులో ఈతకు వెళ్లగా ప్రమాదవశాత్తు మునిగి పోయే పరిస్థితి నెలకొంది. ఈ మేరకు ఆదివారం సుమన్ పెద్ద చెరువులో ఈతకు వెళ్లి ఊపిరాడక ప్రాణాపాయ స్థితిలో ఉన్న సుమన్‌ను అటుగా వెళ్తున్న స్థానిక పోలీసులు గమనించి చెరువు నుంచి బయటకు తీసి, ప్రాణాలను కాపాడినట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. యువకుడి ప్రాణాలను కాపాడిన పోలీసులను ఎస్ఐ గణేశ్ అభినందించారు.

కనుల పండువలా దసరా సంబురాలు

- భక్తిశ్రద్ధలతో శమీ పూజలు
- ఆకట్టుకున్న రామ్‌లీలా
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- పలుచోట్ల పాల్గొన్న ప్రముఖులు, నాయకులు

కోనరావుపేట, అక్టోబర్ 13 : మండలవ్యాప్తంగా విజయ దశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి సీతారామస్వామి ఆలయంలో జమ్మి చెట్టుకు పూజలు చేయడంతో పాటు వాహన పూజ, నాగారం గ్రామంలో దుర్గమాత విగ్రహం వద్ద వాహన పూజలను చేశారు. అనంతరం సాయంత్రం వేళలలో బంగారం (జమ్మి) ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని గ్రామాల్లో దసరా వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు.

స్వగ్రామంలో 'చల్మెడ' దసరా వేడుక

వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు తన స్వగ్రామమైన మల్కపేటలో నిర్వహించిన దసరా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు చేయడంతో పాటు గ్రామస్తులకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.

రుద్రంగి, అక్టోబర్ 13 : మండల కేంద్రంలోని లక్ష్మీ నర్సింహస్వామి వారిని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జమ్మి ఉత్సవానికి స్వామివారు చేరుకోగానే నాయకులు, పూజారులు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజ చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రావణాసురుడి బొమ్మను దుర్గామాత చేతుల మీదుగా దహనం చేశారు. ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోనరావుపేట : దసరా వేడుకల్లో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి లక్ష్మీనరసింహారావు

రుద్రంగి : లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 13 : సిరిసిల్ల లక్ష్మీవేంకటేశ్వరుడు అశ్వవాహనంపై శమీ దర్శన కార్యక్రమం కనుల పండువలా జరిగింది. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్థానిక మానేరు వాగు తీరంలోని బతుకమ్మ ఘాట్ వద్ద నిర్వహించిన రావణదహనం కార్యక్రమంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మున్సిపల్ మాజీ చైర్పర్సన్ శ్రీరాముడి వేషధారణలో రావనదహనం చేశారు.

ముస్తాబాద్ అక్టోబర్ 13 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీల వద్ద పూజలు నిర్వహించారు.

చందుర్తి, అక్టోబర్ 13 : మండలవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు దసరా పర్వదినాన్ని ఉత్సాహపూరిత వాతావరణంలో వైభవంగా జరుపుకున్నారు. గ్రామ శివారు ప్రాంగణంలో జమ్మి చెట్టు ఏర్పాటు చేసి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండపల్లి గ్రామ పురవీధుల గుండా వేంకటేశ్వర స్వామి వారి పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో రావణ వధ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు కాకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

బోయినపల్లి, అక్టోబర్ 13 : మండలంలోని అన్ని గ్రామాల్లో మధ్యాహ్నం నిర్వహించిన విజయదశమి వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఒకరి ఒకరు జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : పెద్దలింగాపూర్‌లో ..

జిల్లాల్లో శనివారం దసరా వేడుకలు అంబరాన్నంటాయి. ఊరూరా శమీపూజలు నిర్వహించగా, ఆయుధ, వాహనాల పూజలు, దర్శనాలతో ఆలయాలన్నీ సందడిగా మారాయి. రాత్రివేళ నిర్వహించిన 'రామ్‌లీల' కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేములవాడ ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ రామ్‌లీల కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 13: బొప్పాపూర్‌లో రావణ దహన కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. పలు గ్రామాల కూడల్లలో జమ్మి ఆకును ఒకరికొకరు అందిస్తూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు ఉన్నారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో దసర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలో ఎలాంటి గొడవలు కాకుండా ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ ఘట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో నరకాసుర వధ నిర్వహించారు.

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 13: తంగళ్లపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో ఫ్రెండ్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రావణ దహనం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు.

సంప్రదాయబద్ధంగా ఎడ్లబండ్ల ప్రదర్శన

వేములవాడ టౌన్, అక్టోబర్ 13 : విజయదశమి సంబురాల్లో భాగంగా శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా ఎడ్లబండ్లపై జమ్మిచెట్టువద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం దాదాపు 25 ఎడ్ల బండ్లపై కోరుట్ల బస్టాండ్ నుంచి పట్టణ పురవీధుల గుండా వెళ్తూ జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాధవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహర్‌రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: బహెరన్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బహరైన్ వైభవంగా బతుకమ్మ, దసరా సంబురాలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 13 : బహెరైన్ దేశంలో పద్మశాలీ సమాజ్ బహరైన్ ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా సంబురాలు వైభవంగా జరుపుకున్నారు. బహరైన్‌లోని హాల్ మనామలో పద్మశాలీలు ఉంటున్న మిత్రులుకుటుంబ సమేతంగా హాజరై దుర్గామాతపూజ, బతుకమ్మ డాండియా ఆటలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సమాజ్ బహరైన్ గౌరవాధ్యక్షుడు అల్లే గంగాధర్‌నేత, అధ్యక్షులు వేముల కృష్ణ, ఉపాధ్యక్షులు గంగుల సుదర్శన్, యేముల సుధాకర్, మెరుగు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బాలే శ్రీధర్‌నేత, ఈవేంట్ కమిటీ హెడ్ దొంతుల శంకర్‌నేత, దికొండ శ్యామ్, మాదాసు కృష్ణ, దొంతుల శంకర్, బోగ సత్యనారాయణ, జక్కుల కిరణ్, కాచార్ల వంశీ, పరమేశ్వర్ నేత, నరేశ్, కార్తీక్, జోగ నాగరాజు, మిట్టపల్లి రాజేందర్, భూమేశ్, దూలం రాజశేఖర్ ఉన్నారు

పెద్దసేవపై ఊరేగిన ఉత్సవమూర్తులు

వేములవాడ టౌన్: విజయదశమిని పురస్కరించుకొని శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారిని, శ్రీ లక్ష్మీ సమేత అనంతపదర్మనాభస్వామివారిని ఆలయ అర్చకులు పెద్దసేవపై ఉంచి పురవీధులగుండా ఊరేగించారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో సాయంత్రంవేళ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దసేవపై ఉత్సవమూర్తులతో ఉన్న పెద్దసేవను మహాలక్ష్మి వీధిలోగల శమీ వృక్షంవద్దకు మేళతాళాలతో, భక్తుల జయజయధ్వానాల మధ్య వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు .పట్టణ ప్రజలు .పురప్రముఖులు పాల్గొన్నారు.

గరుఢవాహనంపై శ్రీనివాసుడు

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలో లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువలా జరగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారు ఆలయ మూడవీధుల్లో గరుఢవాహనంపై విహరించారు. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు.

శమీవృక్షం చుట్టూ పెద్దసేవతో ప్రదక్షిణ చేస్తున్న పట్టణ ప్రజలు

పంచాయతీ సిబ్బందికి బట్టలు అందజేత

ఇల్లంతకుంట, అక్టోబర్ 13 : మండలంలోని అనంతగిరి గ్రామంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామానికి చెందిన కుంచం సత్తన్న (బీఆర్ఎస్ నాయకుడు, సిద్దిపేట మాజీ కౌన్సిలర్) బతుకమ్మ, దసర పండుగ సందర్భంగా వారికి శనివారం బట్టలను అందజేశారు. మాజీ సర్పంచ్ పల్లె నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పరుశరాం, పోశమ్మ దేవాలయం మాజీ చైర్మన్ వడియాల సత్తిరెడ్డి, బాల గౌడ్, అంజయ్య గౌడ్, దేవయ్య ఉన్నారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న సిద్ధంశెట్టి వేణు

సాధారణ ఎన్నికలను తలదన్నేలా వైశ్య సంఘం ఎన్నిక

పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వేణు

వేములవాడ, అక్టోబర్ 13 : వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలదన్నేలా పోటాపోటీగా జరిగాయి. ఆదివారం వేములవాడ పట్టణ అధ్యక్ష స్థానానికి ఆర్యవైశ్య సంఘంలో ఎన్నికలు జరిగాయి. వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘంలో మొత్తం 1869 ఓట్లు ఉండగా, 1318 ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల అధికారులు తెలిపారు. దీనిలో నాలుగు ఓట్లు చల్లనిగా గుర్తించామని తెలిపారు. ఇక పోటీలో ఉన్న సిద్ధంశెట్టి వేణు 652, ఎర్ర శ్రీనివాస్ 479, ఐత వెంకటేశ్వర్లు 102, దైత సతీశ్ కుమార్ 81 ఓట్లు వచ్చాయని వారు తెలిపారు. ఎర్ర శ్రీనివాస్‌పై 173 ఓట్లు అధికంగా సాధించిన సిద్ధంశెట్టి వేణు అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు మదన్ మోహన్, మహేశ్ తెలిపారు.

విచారణ జరిపించాలి

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 13 : రెవెన్యూ పరిధిలో జరగనున్న అక్రమాలపై కలెక్టర్ పూర్తి స్థాయి విచారణ జరిపించాలని మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు రాగుల రాములు అన్నారు. ఈ మేరకు ఆదివారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మరణించిన వ్యక్తుల పేరున పట్టాలు ఏ విధంగా ఇస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల స్థలాలు రెవెన్యూలోని అధికారులకు ఏ విధంగా వచ్చాయో చెప్పాలన్నారు. సమగ్ర విచారణ జరిగితే ప్రజలకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నామన్నారు. విచారణ జరిపించకపోతే ఈ నెల 18,19వ తేదీల్లో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని ప్రకటించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, జిల్లా పరిరక్షణ వేదిక నాయకుడు బుస్స వేణు, మాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ తుంగ శివరాజు పాల్గొన్నారు.

రాజన్నను దర్శించుకున్న ప్రముఖులు

వేములవాడ టౌన్, అక్టోబర్ 13 : దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని రాజన్నను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి అద్దాలమండపంలో వేదమూర్తులైన బ్రాహ్మణులు ఆశీర్వచనం చేయగా, ఆలయ అర్చకులు, పర్యవేక్షకులు వారికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారివెంట ఆలయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ముస్తాబాద్, అక్టోబర్ 13: ముస్తాబాద్ మండలం నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సిలివేరి వికాస్‌వర్ధన్ (9వ తరగతి) విద్యార్థి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. ఈ నెల 4న రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14 క్రికెట్ సెలెక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయినట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 14 నుంచి గద్వాల జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో వికాస్‌వర్ధన్ పాల్గొననున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తెలిపారు. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సుధాకర్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

అలయ్-బలయ్‌లో దమ్మన్నపేట ఉపాధ్యాయుడు

జాతీయ స్థాయి పురస్కార గ్రహీతకు జ్ఞాపిక అందజేత

గంభీరావుపేట, అక్టోబర్ 13 : మండలంలోని దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు తాడూరి సంపత్‌కుమార్ ఆదివారం హైదరాబాద్ అలయ్-బలయ్ కార్యక్రమంలో పాల్గొని జ్ఞాపికను అందుకున్నారు. సెప్టెంబర్‌లో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సంపత్‌కుమార్‌ను అలయ్-బలయ్ కార్యక్రమానికి హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆహ్వానించారు. ఈ మేరకు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన అలయ్-బలయ్ కార్యక్రమంలో సంపత్‌కుమార్ పాల్గొని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, దత్తాత్రేయ చేతుల మీదుగా జ్ఞాపికను స్వీకరించారు.



జ్ఞాపికను అందిస్తున్న హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కార్యవర్గం ఎన్నిక..

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 13: నారాయణపూర్‌లో రెడ్డి యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నిమ్మ మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగి కోల ప్రశాంత్‌రెడ్డి, కోషాధికారిగా మోతె మాధవరెడ్డి, కార్యదర్శిగా గోవర్ధన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వంగ లక్ష్మణ్‌రెడ్డి, నిమ్మ శ్రీకాంత్‌రెడ్డి, సాయిరెడ్డి, మోతె వినోద్‌రెడ్డి, గోగూరి మహేందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

రాజన్న ఆలయంలో ఘనంగా ఆయుధపూజ

వేములవాడ టౌన్, అక్టోబర్ 13 : రాజన్న ఆలయంలో శనివారం ఆయుధపూజను ఆలయ పధానార్చకుడు సురేశ్ ఆధ్వర్యంలో అర్చకులు ఘనంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామివారి ఆలయంలోని అమ్మవారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్పీ ఎఫ్ పోలీసులకు సంబందిత గదిలోని వారి ఆయుధాలకు కూడా ఈవో పూజలు చేశారు.

ఎడ్లబండ్ల ప్రదర్శన ..

వేములవాడ టౌన్, అక్టోబర్ 13 : విజయదశమి సంబురాల్లో భాగంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా ఎడ్లబండ్లపై కాంగ్రెస్ నాయకులతో కలిసి జమ్మిచెట్టువద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఎడ్లబండ్లపై పట్టణ పురవీధులగుండా వెళ్తూ జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మహేశ్ పాల్గొన్నారు.

గంభీరావుపేట : సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

చందుర్తి : 1992-93 పదో తరగతి పూర్వ విద్యార్థులు

అ 'పూర్వ' సమ్మేళనం

గంభీరావుపేట, అక్టోబర్ 13 : మండల కేంద్రంలోని కేజీటు పీజీ విద్యా ప్రాంగణంలో ఆదివారం 2003-04 పదో తరగతి విద్యార్థులు అ పూర్వ సమ్మేళనం నిర్వహించారు. 20 ఏళ్ల తర్వాత ఒక్కటైన పూర్వ విద్యార్థులు పాఠశాల వేదికగా సమావేశమై ముందుగా విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంబురపడ్డారు. పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సరదాగా గడిపారు.

చందుర్తి, అక్టోబర్ 13 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. పాఠశాలలో 1992-93 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన అపూర్వ సమ్మేళనం ప్రాథమిక పాఠశాలలో సందడిగా సాగింది. సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు దాదాపు మూడు దశాబ్దాల తర్వాత చదివిన పాఠశాలలోనే కలుసుకొని చిన్ననాటి బాల్యస్మృతులు గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనాలు. పలకరింపులతో సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ముందుగా ఆనాటి గురువులు సుధాకర్, లింగారెడ్డి, ప్రభాకర్, శంకరయ్య, రఘుపతిరావులను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆత్మీయ విందు ఆరగించారు. పూర్వ విద్యార్థులు చందనగిరి హరికృష్ణ, లింగయ్య, కిషన్, ఎండీ హైమద్ పాషా, రాజశేఖర్, రామస్వామి, రాజేశం, మల్లారెడ్డి, శ్రీనివాస్, నేరెళ్ల నర్సయ్య, గంగాధర్, స్రవంతి, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సన్నిధిలో భక్తులు

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ టౌన్, అక్టోబర్ 13 : వేములవాడ రాజన్న ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. దసరా సెలవులు ముగుస్తుండడంతో ఉదయమే భక్తులు పవిత్ర ధర్మగుండంలో స్నానాలు చేసి, కోడెమొక్కు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ గర్భగుడిలో భక్తులు నిర్వహించుకునే ఆర్జితసేవలను రద్దుచేశారు. ఆలయంలో వివిధ ఆర్జితసేవల ద్వారా రాజన్నకు సుమారు రూ. 14 లక్షల ఆదాయం సమకూరినట్లు, సుమారు 25 వేలకుపైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు.

డయాలిసిస్ టెక్నీషియన్ మృతి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 13 : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీకి చెందిన కోపూరి మాధవ్ (28) డయాలిసిస్ టెక్నీషియన్ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లో ఓ అద్దె ఇంటిలో శనివారం మృతి చెందా డు. స్థానికులు అందించిన వివరాల ప్రకా రం.. మాధవ్ కొంత కాలంగా మండల కేంద్రంలోని అశ్విని దవాఖానలో డయాలిసిస్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. ఇది వర కు అతను హైబీపీ సమస్య, నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం ఎప్పిటిలాగే డ్యూటీ ము గించుకొని అద్దె ఇంటిలో నిద్రపోయి శనివా రం ఉదయం 10 గంటలు దాటినా లేవక పోవడంతో అతడితో కలిసి పని చేసే సహచర ఉద్యోగులు కిటికీలోంచి చూడగా ముక్కు నుంచి రక్తం కారుతూ బోర్లా పడి ఉన్నట్లు తెలిపారు. దీంతో కార్పెంటర్‌ను తీసుకొచ్చి గడియను పగులగొట్టి చూడగా బెడ్‌పై విగతజీవిగా పడి ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని మృతుడి బంధువులకప్పగించారు.

మౌంట్ పటాల్సు పర్వతాన్ని అధిరోహించిన సన్నిత

అభినందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్ 13: హిమాచల్ ప్రదేశ్ మనాలిలోని 4250 మీటర్ల ఎత్తు కలిగిన మౌంట్ పటాల్సు పర్వతాన్ని వేములవాడ పట్టణానికి చెందిన పులి సన్నిత అధిరోహించారు. ఇంటర్నేషనల్ మౌంటెనీర్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీ వేములవాడ పట్టణానికి చెందిన పులి రామ్ గోపాల్ సుధారాణిలా కుమార్తె పులి సన్నిత మాదకద్రవ్యాల నివారణ అనే థీమ్‌తో పర్వతాన్ని అధిరోహించడం పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్వతాన్ని అధిరోహించడానికి దీనికి 12 గంటల సమయం పట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సన్నిత అభినందిస్తూ భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించి అభినందించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ, ఉపాధ్యాయులు విక్కుర్థి లక్ష్మీనారాయణ, సలావుద్దీన్ ఉన్నారు.

సన్నితను అభినందిస్తున్న ప్రభుత్వ విప్

సల్లంగ సూడు దుర్గమ్మ తల్లీ..

ఘనంగా దుర్గామాత నిమజ్జనోత్సవం

జిల్లాల్లో ఆదివారం దుర్గామాత నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాడ వాడలా తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ఊరేగించారు. యువత డీజే సౌండ్స్‌కు అనుగుణంగా నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. మహిళలు కోలాటాలతో సందడి చేశారు. అనంతరం సమీప వాగులు, చెరువుల్లో అమ్మవారి ప్రతిమలను నిమజ్జనం చేశారు.

కోనరావుపేట/ బోయినపల్లి/ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట: దుర్గామాత నిమజ్జన ఊరేగింపు

గిరిజన మహిళ హత్య..?

జవహర్‌నాయక్ తండాలో ఘటన

వీర్నపల్లి, అక్టోబర్ 13 : గిరిజన మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన మండలంలోని జవహర్‌నాయక్‌తండాలో అదివారం కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుగులోత్ సుశీల-రవి దంపతులకు కూతురు షర్మిల, కుమారుడు సాయిచరణ్ ఉన్నారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల రవి మద్యానికి బానిసవ్వగా, ఇంట్లో తరచుగా గొడవలు జరుగుతున్నాయి. శనివారం దసరా పండుగ సందర్భంగా కూతురు, కొడుకు అడవిపదిరలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లారు. రాత్రి భోజనం చేసిన సుశీల